

మెదక్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ప్రచారం



అందోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిక్రాంతి కిరణ్ ప్రచారం..

# కారు స్పీడ్‌కు ప్రతిపక్షాల బేజారు

- మహిళా అభ్యర్థులకు జన నీరాజనం
- ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- మెదక్ నియోజకవర్గంలో పద్మారెడ్డికి పెరుగుతున్న ఆదరణ
- నర్సాపూర్ నియోజకవర్గంలో సునీతారెడ్డికి జననీరాజనం
- గ్రామాల్లో హోరెత్తిస్తున్న అభ్యర్థులు



నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్న అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

మెదక్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): కారు స్పీడుకు ప్రతిపక్ష పార్టీలు బేజారవుతున్నాయి. ఎన్నికల ప్రచారంలో మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులు దూసుకెళ్తున్నారు. కాంగ్రెస్ , బీజేపీల అభ్యర్థులు మాత్రం వెనుకంజలో ఉన్నారు. మెదక్ కాంగ్రెస్ టికెట్ రోహిత్‌కు కేటాయించడంతో ఆశించి భంగపడ్డ నేతల నుంచి సహకారం కొరవడింది. దీంతోపాటు ఓటమిని ముందుగానే ఊహించి ప్రచారంలో వెనుకంజలో ఉన్నారని తెలుస్తున్నది. గురువారం మూడో జాబితాలో బీజేపీ అభ్యర్థి పంజా విజయ్‌కుమార్ పేరును ప్రకటించడంతో ఇంకా ప్రచారం ఊసేలేదు.

### జోరు పెంచిన గులాబీ అభ్యర్థులు

గులాబీ అభ్యర్థులు ప్రచారంలో జోరు పెంచారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుస్తూ, వారితో మమేకమవుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మెదక్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మా దేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి ప్రచారంలో జోరు పెంచారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ హయాంలో పదేండ్లలో ఊహించనంత అభివృద్ధి జరిగిందని వివరిస్తున్నారు. గులాబీ పార్టీకి మద్దతుగా ఉండి, మరింత అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు సూచిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోవద్దని, ఇంటి పార్టీ అయిన బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని చెబుతున్నారు. సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేస్తునానరని తెలియజేస్తున్నారు.

### ఎక్కువ గ్రామాల్లో ప్రచారం నిర్వహించేలా ప్లాన్

ఎన్నికలకు ఎక్కువ సమయం లేకపోవడంతో ఆయా పార్టీల అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు. నవంబరు 3 నుంచి నామినేషన్లు దాఖలు చేయనుండడంతో ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థులు నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాలు, తండాలను



ప్రచారంలో పాల్గొన్న జడ్పీచైర్‌పర్సన్, తదితరులు

చుట్టేశారు. 3 నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలుకావడంతో వీలైనన్ని ఎక్కువ గ్రామాల్లో ప్రచారం చేసేలా ప్లాన్ చేసుకుంటున్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావడంతో అభ్యర్థులపై మరింత ఒత్తిడి పడనున్నది. నామినేషన్ల దాఖలుకు జన సమీకరణ ఏర్పాట్లతో పాటు ముఖ్య నేతల పర్యటనలు ఉంటే వాటి ఏర్పాట్లలో నిమగ్నమయ్యే అవకాశం ఉంది. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఓటర్లకు మరింత చేరువకావడంపై ప్రధానంగా దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఈ క్రమంలో నామినేషన్లకు ముందు వీలైనన్ని ఎక్కువ గ్రామాలను పూర్తి చేస్తే ఆ తర్వాత ఒత్తిడి తగ్గుతుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు పద్మాదేవేందర్‌రెడ్డి, సునీతారెడ్డి రోజుకు ఐదు నుంచి పది గ్రామాల వరకు చుట్టేస్తున్నారు.

### కొత్త పథకాలతో ఊపు..

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో బీఆర్ఎస్ అభ్యర్థుల్లో జోష్ తీసుకొచ్చింది. కొత్త పథకాలతో తమ పార్టీ తిరుగులేని విజయం సాధిస్తుందన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆసరా పింఛన్లు, రైతు బంధు పెంపుతోపాటు ప్రజలందరికీ ఆరోగ్యశ్రీ వైద్య సేవల వ్యయం రూ.15 లక్షల వరకు పెంచడం, మహిళలకు రూ.3వేలు, రైతు బంధు పెంపు, తెల్ల రేషన్ కలిగిన వారికి సన్నబియ్యం సరఫరా, రూ.400లకే గ్యాస్ సిలిండర్ తదితర పథకాలతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తున్నది.

### వ్యూహాలు.. ప్రణాళికలపై కసరత్తు

ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సమయాన్ని వృథా చేసుకోవడం లేదు. సమయం దొరికితే చాలు జనంలోకి వెళ్తున్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలు కావడంతో ప్రచారంలో మరింత ముందుకెళ్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో జనం వద్దకు వెళ్లడానికి రోజుకు ఐదు నుంచి పది గ్రామాలు తిరగాల్సిందే. అలా తిరిగితేనే అన్ని గ్రామాలు సందర్శించగలరు. ఓ వైపు పగటిపూట అంతా గ్రామాల్లో ప్రచార పర్వాల్లో మునిగి పోతుండగా, రాత్రిళ్లు ఇండ్లకు చేరగానే తీసుకోవాల్సిన వ్యూహాలు, ప్రణాళికలపై అర్ధరాత్రి వరకు కసరత్తుల్లో మునిగి పోతున్నారు. ప్రత్యర్థుల ఎత్తులకు పైఎత్తులు ఎలా వేయా లన్న అంశాలపై ముఖ్య నేతలతో సమాలోచనలు చేస్తున్నారు.

## వృద్ధులు ఇంటి నుంచే ఓటెయ్యొచ్చు

- మెదక్ జిల్లాలో 80 ఏండ్లు నిండిన వృద్ధులు 4,162 మంది

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 4: 80 ఏండ్లు దాటిన వృద్ధులు ఇంటి నుంచే ఓటెయ్యడానికి కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. వృద్ధులు ఫారం-12 డీ ద్వారా దరఖాస్తు సమర్పిస్తే, వారు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మేరకు జిల్లాలో గుర్తించిన 80 ఏండ్లు దాటిన వృద్ధుల ఇండ్లకు బీఎల్వోలు వెళ్లి పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటేస్తారా లేదా.. ఇంటి వద్ద నుంచే ఓటేస్తారా అనే వివరాలు సేకరించి, వారి వద్ద నుంచి సమ్మతి పత్రాలు స్వీకరిస్తున్నారు. మెదక్ జిల్లాలోని మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో 4,37,015 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మెదక్ నియోజకవర్గంలో 2,15,043 మంది ఓటర్లలో పురుషులు 1,02820 మంది, మహిళలు 1,12218 మంది, ఐదుగురు థర్డ్ జెండర్లు, పీడబ్ల్యూడీ ఓటర్లు 3,839 మంది, యువ ఓటర్లు 8098 మంది, 80 ఏండ్లు పైబడిన వృద్ధులు 2,446 మంది ఉన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో 2,21,972 మంది ఓటర్లలో పురుషులు 1,08,414 మంది, మహిళలు 1,13,551 మంది, ఏడుగురు థర్డ్ జెండర్లు, పీడబ్ల్యూడీ ఓటర్లు 4,531 మంది, 8,104 మంది యువ ఓటర్లు, 80 ఏండ్లకు పైబడిన వృద్ధులు 1,716 మంది ఉన్నారు. జిల్లాలో మొత్తం 4,162 మంది వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం-12 డీ పత్రాలను బీఎల్వోలు అందించనున్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

మనోహరాబాద్, నవంబర్ 4: మనోహరాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు నత్తి మల్లేశ్ ముదిరాజ్(కరాటే), గంట సత్యనారాయణ ముదిరాజ్, ఇస్తారి లక్ష్మణ్ ముదిరాజ్, ఊట్ల నాగరాజ్ ముదిరాజ్ తదితరులు ఎంపీపీ పురం నవనీతా రవి ఆధ్వర్యంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన వెంట పురం సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

- మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు శశిధర్ రెడ్డి

పాపన్నపేట, నవంబర్4: బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం పాపన్నపేట మండలంలోని చీకోడ్ గ్రామంలో ఆయన పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శశిధర్‌రెడ్డి కుమారుడు విశ్వక్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వడ్ల కుబేర్, పాపన్నపేట మండల సీనియర్ నాయకుడు చంద్రం బాబాగౌడ్, సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, నాయకులు బాలయ్య, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

# దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

చేగుంట, నవంబర్ 4: దుబ్బాక బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, స్థానికులు, మండల ప్రజాప్రతినిధులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. చేగుంట మండలంలోని కసాన్‌పల్లి, నడిమితండా తదితర గ్రామాల్లో శనివారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ సొసైటీ మాజీ చైర్మన్ కోమండ్ల నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పట్నం తానీషా, ఎంపీటీసీ హోళియ నాయక్, సర్పంచ్‌లు స్వాతీ శ్రీనివాస్, మోహన్ తోపాటు పలువురు నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణలో 9 ఏండ్లలో అనేక రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని ప్రజలకు వివరించారు. వృద్ధులకు వృద్ధాప్య పింఛన్, వితంతువులు, బీడి కార్మికులకు ఇస్తున్న పింఛన్‌ను రూ.5016 కానుందన్నారు. రైతు బంధు సైతం 16వేల వరకు వస్తుందని, షాదీముబారక్, కల్యాణలక్ష్మీ ద్వారా రూ.లక్షా116 రానున్నట్లు తెలిపారు. మంచి చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని, ప్రతి ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి, కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ మాజీ సొసైటీ చైర్మన్ కోమండ్ల నారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ పట్నం తానీషా, టెలికాం బోర్డు మాజీ సభ్యుడు తీగుళ్ల వేణుగోపాల్‌శర్మ, ఎంపీటీసీ హోళియనాయక్, సర్పంచ్‌లు స్వాతీ శ్రీనివాస్, మోహన్, కొటారి అశోక్, చందాయాపేట ఉప సర్పంచ్ సంతోష్‌కుమార్, సొసైటీ డైరెక్టర్ గూళ్ల సిద్దిరాములు, శ్రీకాంత్‌తో పాటు కసాన్‌పల్లి, నడిమితండా బీఆర్ఎస్ నాయకులు యూత్ సభ్యులు తదితరులున్నారు.



నడిమి తండలో ఎంపీపీ ప్రచారం



కసాన్‌పల్లిలో కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ ప్రచారం